నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# కరీంనగర్

ఆదివారం 17 డిసెంబర్ 2023
SUNDAY, DECEMBER 17, 2023

KARIMNAGAR

పేజీలు : 8
PAGES





# ఊరంతా నాగ ప్రతిమలే

నాగులపేటలో బయటపడిన నాగ ప్రతిమలు



## చారిత్రక గ్రామం నాగులపేట

- కొన్నేండ్లుగా వందల సంఖ్యలో బయటపడుతున్న విగ్రహాలు
- ఒకే చోట 285 ప్రతిమలు.. సమీపంలోనే మరికొన్ని
- ఊరిలో శతాబ్దాలుగా నాగ అక్షరంతోనే ఎక్కువ పేర్లు
- గ్రామానికి కిలోమీటరు దూరంలోనే జైన ఆలయం.. పార్శ్వనాథుడు, బాహుబలి విగ్రహాలు
- హిందూ, బౌద్ధ, జైన ఆచారాల్లోనూ నాగ ప్రతిమలకు ప్రత్యేక స్థానం
- పరిశోధనలపై దృష్టిపెట్టాలని కోరుతున్న చరిత్రకారులు

..మధ్యపేజీలో

సాధారణంగా ఏ గ్రామంలోనైనా మనకు ఒకటో, రెండో ప్రాచీన విగ్రహాలు కనిపిస్తుంటాయి. కానీ, కోరుట్ల మండలం నాగులపేటలో మాత్రం ఎక్కడ చూసినా నాగదేవత ప్రతిమలే దర్శనమిస్తున్నాయి. ఒకే చోట వందల కొద్ది శిల్పాలు, అందులోనూ నాగ ప్రతిమలు ఇప్పటికీ వెలుగుచూస్తూనే ఉన్నాయి. భారీ వర్షం పడిందంటే చాలు.. భూమి నుంచి నాగ దేవత ప్రతిమలు బయటికి వస్తున్నాయి. అన్నింటి చరిత్ర దాదాపు వెయ్యి, పన్నెండు వందల ఏండ్లపైనే ఉంటుందని, ఆయా ప్రాంతాల్లో తవ్వకాలు జరపాలని, ఇక్కడి చారిత్రక ఆనవాళ్లపై పరిశోధన జరగాలని విజ్ఞప్తులు వస్తున్నాయి. ఇంకా ఆ గ్రామ జనాలకు సంబంధించిన పేర్లను పరిశీలిస్తే.. 'నాగ'తోనే మొదలవడం మరింత ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నాయి.

- జగిత్యాల, డిసెంబర్ 16 (నమస్తే తెలంగాణ)

# ఆరుతడికే నీళ్లు

..వివరాలు 2లో

- యాసంగికి నీటి కొరత
- మిడ్ మానేరు, దిగువ మానేరులో ఉన్నవి 42 టీఎంసీలు
- ఇతర అవసరాలకు పోను 25 టీఎంసీలు వాడుకునే అవకాశం
- ఆరుతడికైతే 5 లక్షల ఎకరాలు, తరికైతే 3 లక్షల ఎకరాలకు జలాలు
- 'శివం' సమావేశంలో అధికారుల సూచన
- త్వరలో జిల్లా స్థాయిలో మంత్రులు, ఎమ్మెల్యేలతో నీటి పారుదల శాఖ అధికారుల మీటింగ్
- జనవరి మొదటి వారంలో నీటి విడుదలకు చాన్స్



యాసంగిలో ఆరుతడి పంటలకే నీళ్లిచ్చే పరిస్థితులు కనిపిస్తున్నాయి. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పరిధిలోని ఎల్ఎండీ దిగువ ఆయకట్టుకే అందే అవకాశాలున్నాయి. నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులు కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేస్తుండగా, గత వానకాలంలో ఆశించిన స్థాయిలో వర్షాలు పడకపోవడం, ప్రాజెక్టుల్లోకి నీళ్లు రాకపోవడమే అందుకు కారణంగా కనిపిస్తున్నది. అయితే, పోయిన యాసంగి సీజన్‌లో అటు మిడ్‌మానేరు, ఇటు దిగువమానేరు జలాశయాలను కాళేశ్వరం జలాలతో నింపినా.. ఇప్పుడు మాత్రం ఆ పరిస్థితి కనిపించడం లేదు. ఫలితంగా ఆరుతడి పంటలకే నీళ్లిచ్చే చాన్స్ ఉన్నది. ఇటీవల హైదారాబాద్‌లో జరిగిన 'శివం' సమావేశంలోనూ అధికారులు ఇదే అభిప్రాయం వ్యక్తం చేసినట్టు తెలుస్తున్నది. కాగా, రెండు మూడు రోజుల్లో జిల్లా స్థాయిలో మంత్రులు, ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించి నిర్ణయం తీసుకునే అవకాశమున్నది.

- కరీంనగర్, డిసెంబర్ 16 (నమస్తే తెలంగాణ)



కొడిమ్యాల: ఆటోలతో ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు

# ఆటో కార్మికుల ఆందోళన

- ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నిరసనలు
- జీవనోపాధి చూపాలని డిమాండ్

..వివరాలు 8లో

ఆటో కార్మికులు ఆందోళన కొనసాగిస్తున్నారు. కాంగ్రెస్ సర్కారు మా పొట్ట కొట్టిందంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని తాము స్వాగతిస్తున్నామని, కానీ ఈ పథకంతో తాము ఉపాధి కోల్పోయామని, కుటుంబాలు గడువడమే కష్టంగా మారిందన్నారు. ఆటో, జీపు, టాటా మ్యాజిక్ కార్మికులను ప్రభుత్వం ఆదుకొని ఉపాధి మార్గాలు చూపించాలని కోరారు. ప్రతి నెలా జీవన భృతి కింద రూ.20వేలు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళన మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

సారంగాపూర్/ రాయికల్ / కొడిమ్యాల/ వేములవాడరూరల్, డిసెంబర్ 16

# మనకేదీ 'కాశీ' రైలు?



- తమిళ వాసుల కోసం ప్రత్యేకంగా 'కాశీ తమిళ సంఘం వీక్లీ ఎక్స్‌ప్రెస్'
- నేడు ప్రారంభించనున్న ప్రధాని
- ఆ రాష్ట్రంలో 18 చోట్ల హాల్టింగ్
- తెలంగాణలో మాత్రం మూడు చోట్లే
- 11 చోట్ల అవకాశమున్నా పట్టని కేంద్రం
- అన్ని చోట్లా ఆపాలని కోరుతున్న ప్రజలు
- 'కాశీ తెలుగు సంఘం' రైలు కేటాయించాలని డిమాండ్

..7లో

హిందువులు జీవితంలో ఒక్కసారైనా దర్శించుకోవాలనుకునే అత్యంత పవిత్ర పుణ్యక్షేత్రం కాశీ. అక్కడకు వెళ్లాలంటే మన రాష్ట్ర వాసులకు ప్రయాసే. కాశీకి రైళ్లు ఉన్నా.. ఇతర రూట్లలో అదనంగా 300 కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తున్నది. కానీ, బనారస్ – కన్యాకుమారి రైల్వే మార్గంలో వెళ్తే అదనపు దూరం తగ్గనుండగా, కేంద్రం మాత్రం చిన్నచూపే చూస్తున్నది. ఆదివారం ప్రధాని మోదీ తమిళుల కోసం బనారస్ – కన్యాకుమారి మధ్య 'కాశీ తమిళ సంఘం' అనే వారాంతపు ఎక్స్ ప్రెస్‌ను ప్రారంభిస్తున్నా.. మనకు మాత్రం పెద్దగా ప్రయోజనం కనిపించడం లేదు. ఆ రాష్ట్రంలో 18 చోట్ల హాల్టింగ్ ఇచ్చినా.. మనకు మాత్రం 11 చోట్ల అవకాశముంటే కేవలం ఖమ్మం, వరంగల్, సిర్పూర్ కాగజ్‌నగర్ చోట్ల మాత్రమే ఆపుతుండడంపై ప్రయాణికులు మండిపడుతున్నారు. 'తెలంగాణకేది కాశీ తెలుగు సంఘం వీక్లీ ఎక్స్ ప్రెస్' అని ప్రశ్నిస్తున్నారు. లేదంటే మిగతా 8 చోట్ల ఆపాలని డిమాండ్ చేస్తున్నారు.

- పెద్దపల్లి, డిసెంబర్ 16 (నమస్తే తెలంగాణ)



# ఆదర్శం.. విశ్రాంత ఉద్యోగులు

- మలిదశలోనూ సామాజిక సేవలు
- సహచరులకు ఉచితంగా వైద్య చికిత్సలు
- తోటి వారికి అండగా నిలుస్తున్న వైనం
- నేడు పెన్షనర్ డే..

..మధ్యపేజీలో